**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06.12.2018.**

## <u>షాపు షట్టరు తాళాం విరగకొట్టి దొంగతనం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.477/2018 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, హనుమాన్‌పేటకు చెందిన దాసరి మున్న(29)పై ది.06.12.2018న 4వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.05.08.2018న శ్రీ రామచంద్రానగర్‌లో నివాసం ఉంటున్న నర్రావుల అంకిరెడ్డి అను అతను ఉంటున్న ఇంటికి క్రింద షాపును నడుపుతుండగా తన భార్య రాత్రి 10.30 గంటల సమయంలో షాపుకు తాళాం వేసి తిరిగి ఉదయం ది.06.08.2018న ఉదయం 5.30 గంటలకు షాపును చూడగా షట్టరు తాళాంను గుర్తు తెలియన వ్యక్తులు విరగకొట్టి షాపులోని సెలఫోన్ మరియు రూ.20,000 నగదును దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై నర్రావుల అంకిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ రామారావు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి పంపగా, సిసిఎస్ ఎస్.ఐ శ్రీ జనార్ధన్ గారు దర్యాప్తు చేసి నిందితుడైన విజయవాడ, హనుమాన్‌పేటకు చెందిన దాసరి మున్న(29)ను ది.31.08.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన విజయవాడ, హనుమాన్‌పేటకు చెందిన దాసరి మున్న(29) న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.06.12.18న నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---